www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 11 | జూన్ | 2026 | పేజీలు: 08



# చదువుతోనే ఉజ్వల భవిత

## జీవితాల్లో వెలుగులు: మంత్రి కోమటిరెడ్డి

చదువు జీవితాలను మారుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని మూడున్నర లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు ఈ అకాడమిక్ విద్యా సంవత్సరం నుండే ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. జూలై 1న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు కల్పించాలని, ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని కూడా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** చదువు జీవితాలను మారుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రాధాన్యతను దృష్టిలో ..మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి

### త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

### లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నుంచి గృహ ప్రవేశాల వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలి

### కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మంత్రి జూపల్లి సమీక్ష



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి :** ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, అది ఒక నిరుపేద కుటుంబం జీవితాన్ని మార్చే అద్భుత కార్యక్రమమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి ..మిగతా 2లో

## నైతిక విలువలను బోధించాలి

### బచాపాన్ ప్లే స్కూల్ ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం రాపర్తినగర్ బైపాస్ రోడ్డు సమీపంలో బచాపాన్ ప్లే స్కూల్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ నిర్వాహకులు పసుమర్తి జగదీష్, అడపాల మన్మధరావులని అభినందించారు. ప్లే స్కూల్ విద్యార్థులకు నైతిక విలువలను బోధించి ..మిగతా 2లో

## పంట మార్పిడితో అత్యధిక దిగుబడి

### కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్, అక్షిత బ్యూరో:** మహబూబాబాద్ పట్టణంలోని గుమ్మడూరులో నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల ఇళ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు. అనంతరం పెద్దవంగర మండలం ఉప్పరిగూడెంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ..మిగతా 2లో



## చెత్తను పక్కాగా వేరు చేయాలి

### పారిశుద్ధ్య వాహనాలకు అప్పగించాలి

### పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలి

### ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో:** లిప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలి 99 రోజుల కార్యాచరణలో భాగంగా రుద్రంగి మండలం మానాలలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, ఆయిల్ పామ్, రోడ్డు భద్రత, నియమాలు, గిరిజన ..మిగతా 2లో

## నైతిక విలువలను బోధించాలి

**మొదటి పేజీ తరువాయి...**

బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ నిర్వాహకులు పసుమర్తి జగదీష్ అడపాల మన్మధరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్లే వే మెథడ్ తో జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్లే స్కూల్ ప్రారంభించామని తెలిపారు. స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు బేబీమూన్ విద్యాసంస్థల చైర్మన్ కేసా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అత్యధిక దిగుబడి

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానం, సేంద్రియ ఎరువుల వినియోగం, నానో యూరియా, ప్రకృతి వ్యవసాయం వంటి పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని వాటిని ఆచరణలో అమలు చేయాలని సూచించారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ రైతులకు అవసరమైన సమాచారం పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు ఆదేశించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు భూమిలోని ఖనిజలవణాలు దెబ్బతింటాయని, అలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ, వార్డు, మండల, జిల్లా స్థాయిలో సభలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు స్వీకరిస్తున్నామని తెలిపారు. పెన్షన్లు, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర ప్రభుత్వ పథకాల అమలుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాలు అందించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, తహసీల్దార్ వినోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెత్తను పక్కాగా వేరు చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

సంక్షేమ శాఖ పథకాలు తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6వ తేదీన ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెటలో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు.

# చదువుతోనే ఉజ్వల భవిత

**మొదటి పేజీ తరువాయి...**



ఉంచుకొని రాష్ట్రంలోని మూడున్నర లక్షల మంది ఇంటర్ విద్యార్థులకు ఈ అకాడమిక్ విద్యా సంవత్సరం నుండే ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. జూలై 1న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అన్ని వసతులు కల్పించాలని, ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని కూడా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక 6 కోట్ల రూపాయలతో తిప్పర్తి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలోని తిప్పర్తి, కనగల్ మండలాలలో ఒక్కొక్కటి 6 కోట్ల రూపాయలతో అధునాతన సౌకర్యాలు కల్పించేలా జూనియర్ కళాశాల భవనాలను మంజూరు చేయడం జరిగిందని, పూర్తి నాణ్యతతో ఈ భవనాలను నిర్మించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ,పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, చదువు



జీవితాలను మారుస్తుందని, విద్యాభివృద్ధిలో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని తీసుకురావడమే కాకుండా, బీఫార్మసీ, లా కోర్సులను తీసుకురావడం జరిగిందన్నారు.తిప్పర్తి జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని 6 నెలల్లో పూర్తి చేయాలని ఆయన అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల 50 వేల మంది ఇంటర్ విద్యార్థులకు అల్పాహారంతో పాటు భోజనాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి ఇవ్వనున్నదని అందువల్ల విద్యార్థులు ఎక్కడికి వెళ్ళనవసరం లేకుండా ఉన్నచోటనే ఉన్నత విద్యను అభ్యసించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో ఇంటర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతోపాటు, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అందించనున్నామని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బొట్టుగూడా ప్రతీక్ పాఠశాలలో ఏ ఐ అందిస్తున్నట్లు తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జూలై 1 నాటికి అన్ని వసతులతో పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, అన్ని ఒకేరోజు ప్రారంభించే విధంగా తీసుకోవాలని అధికారుల ఆదేశించామని, అంతేగాక తన వంతుగా ఒక్కో ఇంటికి 25వేల రూపాయలను గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులకు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్గొండ పట్టణంలో కలెక్టర్ కార్యాలయం వెనక నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేశామని, మహిళల అభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక మహిళలకు ప్రతి మండలంలో రైస్ మిల్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలు ఆర్థికంగా పైకి వస్తే కుటుంబానికి తోడుగా ఉంటారని అన్నారు. ఇటీవలే రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 500 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు 10 తర్వాత ఎట్టి పరిస్థితులలో చదువును ఆపరాదని ఆయన కోరారు. చదువుకుంటే టెక్నికల్ కోర్సుల ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని దీన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండలో న్యాక్, సెట్విన్ సంస్థలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు .

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి, కొల్లాపూర్, కొడేరు మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై బుధవారం ఆయన క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, హౌసింగ్ డీఈలు, గెజిటెడ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొల్లాపూర్ నియోజకవర్గంలో మొదటి విడత కింద మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా అనుమతులు మంజూరై.. నిర్మాణాలు ప్రారంభించక పోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే 15 రోజుల్లోపు పక్రియను అంతా పూర్తి చేసి, సాంకేతికంగా అనుమతి పొందిన ప్రతి ఇంటి నిర్మాణం పనులు ప్రారంభం కావాల్సిందేనని అధికారులకు స్పష్టం చేశారు. ఒకవేళ గడువులోగా ప్రారంభం కాని ఇండ్లు ఉంటే, వాటిని అవసరమున్న ఇతర గ్రామాలకు కేటాయించే పరిస్థితి వస్తుందని ఆయన సుతిమెత్తగా హెచ్చరించారు. గ్రామాల్లో మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణం మొదలయ్యేలా ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.



సాంకేతిక (ఎల్ 3) కారణాల వల్ల పేమెంట్లు నిలిచిపోయిన 57 మంది లబ్ధిదారుల సమస్యను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, గృహ నిర్మాణ శాఖ మంత్రితో నిరంతరం చర్చిస్తున్నందున త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పొరపాటున ఎల్-3 జాబితాలో చేరిన అర్హులైన నిరుపేదలకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ విధానాన్ని తీసుకువచ్చిందని స్పష్టం చేశారు. అధికారులు గ్రామానికి వెళ్లిన రోజే పెండింగ్ వెరిఫికేషన్లు పూర్తి చేసి, ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని అర్హులను ఎల్-1 జాబితాలోకి మార్చాలని ఆదేశించారు. 'మళ్లీ వస్తాం.. తర్వాత చూస్తాం' అనే ధోరణి వీడాలని, అర్హులైన ఒక్క నిరుపేద కూడా సాంకేతిక కారణాలతో ఇంటికి దూరం కాకూడదని కరాఖండిగా చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్లు నిర్మించుకోలేని అత్యంత నిరుపేద లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జూపల్లి వెల్లడించారు. సొంతంగా ఇల్లు కట్టించుకోలేని వారికి ప్రత్యేక ఏజెన్సీ ద్వారా సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రతినిధులు వీడియో ప్రజెంటేషన్ ద్వారా నిర్మాణ ప్రమాణాలు, పనుల దశలను వివరించగా, ఇటువంటి లబ్ధిదారులను గ్రామ స్థాయిలో గుర్తించి, ప్రత్యేక ప్రొఫార్మాలో వివరాలను సేకరించి నిర్ణీత గడువులోపు సమర్పించాలని ఎంపీడీవోలను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

నియోజకవర్గానికి రెండో విడత కింద మంజూరైన 2,000 ఇందిరమ్మ ఇండ్లలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. గతంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇండ్ల వివరాలను సేకరించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీవోలు గ్రామాల వారీగా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, హౌసింగ్ డీఈలు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నుంచి ఇంటి నిర్మాణం పూర్తై, గృహ ప్రవేశం వరకు తమ కర్తవ్య నిర్వహణగా భావించి అధికారులు పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

# పశువుల వ్యాధుల నివారణకు ఉచిత టీకాలు తప్పనిసరి

**పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థికాభివృద్ధికి బలం**

**పశువులవ్యాధుల నివారణకు రైతులు తప్పనిసరిగా ఉచిత టీకాలు వేయించాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బావాజీపల్లి గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు టీకాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. పశుసంపదను అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఉచిత టీకాల కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా గ్రామంలో పాడి పశువులు, గేదెలకు లంపీ స్కిన్ వ్యాధి గొంతువాపు వ్యాధి జబ్బవాపు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు వేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకలలో ప్రాణాంతకంగా మారే చిటుక రోగం నివారణకు ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశు వైద్య అధికారులు గ్రామంలోని పశువులను పరిశీలించి టీకాలు అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., పశుసంపద రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారమని, పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని అన్నారు. లంపీ స్కిన్ వంటి వైరల్ వ్యాధులు పశువుల ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు ఆర్థిక నష్టాలకు దారితీస్తాయని వివరించారు. అందువల్ల ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను ప్రతి పశువుకు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో టీకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పశువులకు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య అధికారులకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. వ్యాధుల నివారణలో రైతుల సహకారం అత్యంత అవసరమని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పశుసంపదను సంరక్షించవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులు టీకాల ప్రాముఖ్యత, వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. జ్ఞాన శేఖర్ , మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది తిరుపతయ్య, ఖాదర, యాదగిరి, శాంతయ్య, గోపాలమిత్రులు జగ్జీవన్, స్వామి గ్రామ పెద్దలు, పాడి రైతులు, గొర్రెల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

**అత్యధిక కష్టాలను ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించిన**

## నేపథ్యంలో శివనగర్ శివాలయంలో బిజెపి నాయకుల పూజలు



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** భారతదేశ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో అత్యధిక కాలం నిరవధికంగా ప్రధానమంత్రిగా సేవలందించిన ఎన్నికైన నాయకుడిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించామని బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచిన దూరదృష్టి గల నాయకుడు మోదీ గారని కొనియాడారు. దేశాభివృద్ధి, పేదల సంక్షేమం, జాతీయ భద్రత, యువత సాధికారత కోసం ఆయన చేస్తున్న కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మోదీ మరింత ఆరోగ్యంతో, ఆయురారోగ్యాల తో దేశానికి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు శ్రీనివాస్, ఆంకారపు రాజు, మామిడాల మహేష్, విజయ్, లాగల బాలయ్య, మోర శ్రీహరి, చొప్పదండి శ్రీనివాస్, వాసుదేవ్ పాల్గొన్నారు.

## 6వ డివిజన్‌లో నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




**కరీంనగర్ అక్షిత న్యూస్:** కరీంనగర్ నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్ లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ బుధవారం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఫిట్ ఇండియా" నినాదం స్ఫూర్తితో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ , మున్సిపల్ సిబ్బంది, వాకర్స్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమం విజయవంతం




**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు యువకులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి బడిబాట కార్యక్రమం గురించి మాట్లాడడం జరిగింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ మన గ్రామం నుంచి ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలకు ఒక విద్యార్థి కూడా వెళ్లకూడదని, ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సదుపాయాలు అన్నిటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. గ్రామస్తులు కూడా సానుకూలంగా స్పందిస్తూ ఈ విద్యా సంవత్సరం లిప్రైవేట్ పాఠశాలల బస్సులను మన గ్రామానికిలి లిరానివ్వమనిలి పిల్లలందరినీ స్థానిక ప్రాథమిక పాఠశాలలోనే అడ్మిషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మన పాఠశాలను అందరం సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పథంలో నడిపిద్దామని ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, మరియు ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె.వెంకటయ్య మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్లకాడి చిన్న నర్సయ్య, గ్రామ పెద్దలు దాసరి రాములు, పవన్ కుమార్ నారాయణ గౌడ్ దస్తయ్య వెంకటయ్య శాంతయ్య రవి లింగాయపల్లి రాములు కేశవులు అంజి రాజు మైబు గొడుగు రాములు పూజా శిరీష అనిత చేన్నమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడి గ్రామపంచాయతీ నూతన కార్యదర్శికి ఘన స్వాగతం....!



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** కల్లెడి గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అంబటి ప్రవీణ్‌కు గ్రామ ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కల్లెడి గ్రామ ఉపసర్పంచ్, ఆలూరు మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇస్సపల్లి రాజు, వార్డు సభ్యులు సిరికొండ మహేష్, బొడిగం లక్ష్మీ–నాగేష్, కొంద్ర శ్యామల–పోశెట్టి, మాజీ ఉపసర్పంచ్ పుంజు మానిష్ గౌడ్, గ్రామ యువకులు గంగారం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఇస్సపల్లి రాజు మాట్లాడుతూ నూతన కార్యదర్శి అంబటి ప్రవీణ్ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యదర్శికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎర్రబెల్లి నరేందర్ రావుకు కాంగ్రెస్ నేతల నివాళి



**రాయపర్తి అక్షిత ప్రతినిది:** రాయపర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గౌరవ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కొండాపురం గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి: కొల్లాపూర్ నియోజకవర్గంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడరు నియోజకవర్గ పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందించే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. అందులో భాగంగా బుధవారం కొల్లాపూర్ మండలం మున్సిపాలిటీకి సంబంధించినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో జూపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3500 ఇండ్లు ఈ



యొక్క నియోజకవర్గానికి కేటాయించడం జరిగింది అని తెలియజేసరు. అందులో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటీకి 590 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. మంజూరు అయినటువంటి ఇండ్లలో దాదాపుగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా లబ్ధిదారులతో మంత్రి స్వయంగా మాట్లాడరు లబ్ధిదారులు మంత్రి తో మాట్లాడుతూ పేదవారు నిర్మించుకోవాలన్న ఇండ్ల నిర్మాణం ప్రజా పాలన ప్రభుత్వం ద్వారా నెరవేర్చినందుకు మంత్రి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక ఇండ్ల నిర్మాణం చేసుకోనటువంటి వారికి ప్రభుత్వం ద్వారా, బ్యాంకుల ద్వారా సహాయం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎవరైతే ఆర్థిక స్తోమత లేనటువంటి వారు ఇల్లు నిర్మాణం చేసుకోవాలనుకుంటే వారి కలను నెరవేర్చడం కోసం కాంట్రాక్టర్ల ద్వారా ఇంటి నిర్మాణం చేపిస్తానని తెలియజేశారు. గ్రామస్థాయిలో కానీ మున్సిపాలిటీలలో గాని ఎక్కడా కూడా లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా అధికారులు అందుబాటులో ఉంటూ ఈ యొక్క ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమీక్ష కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ దేవ సహాయం, హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ రహీం పాష, మున్సిపల్ కమిషనర్ శంకర్ ఆర్డీవో బన్సీలాల్ ఎంపీడీవో వెంకట్రావు తహసిల్దార్ మాధవి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రను తిరగ రాసిన మహానీయుడు నరేంద్ర మోడీ



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు భారతదేశ ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలంగా 12 ఏళ్లకు పైగా పనిచేసిన ఏకైక ప్రధానమంత్రిగా శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ నిలిచారు ఇప్పటివరకు ఆరికార్డు స్వర్గీయ నెహ్రూపై ఉన్నది ఈ శుభ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీలక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక బిజెపి నాయకులు నరేంద్ర మోడీ మరింత కాలం ప్రధానమంత్రిగా పనిచేయాలని భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని భారతదేశాన్ని తిరిగి పూర్వ వైభవం దిశగా నరేంద్ర మోడీ తీసుకెళ్తున్న సందర్భంలో ఆయనకు దీర్ఘాయుష్షు అచంచలమైన శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని వేడుకుని పూజలు నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బిజెపి కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,జిల్లా ఉపాధ్యక్షులు బోడో నరసింహ, కౌన్సిలర్ ఎనుగొండ రామకృష్ణ, సీనియర్ నాయకులు సూర్య కృష్ణ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి, ఏబీవీపీ మల్లేష్ యాదవ్,వాగుల్ దాస్ నరేష్ గౌడ్,బీజేవైఎం జిల్లా నాయకులు ధన్నోజు నరేష్ చారి,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాపశివ, మర్రిపల్లి సురేష్ యాదవ్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆర్థిక సహాయం

## అభినందించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: పాలమూరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టు సోదరులకు ఆర్థిక సహాయం అందించారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇటీవల శస్త్ర చికిత్స చేసుకున్న ఎబిఎన్ వీడియో జర్నలిస్టు సంతోష్ కు 20 వేల రూపాయలు, సీనియర్ జర్నలిస్టు ఎస్ ఎస్ జాంగీ తన మందులు కొనుగోలు నిమిత్తం 10 వేల రూపాయల చెక్కులను పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జర్నలిస్టు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న తోటి జర్నలిస్టు సోదరులకు అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం అని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో సైతం కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, సభ్యులు పరిపూర్ణం, ప్రవీణ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విజేత సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం/అక్షిత బ్యూరో: ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్ విజేత సూపర్ మార్కెట్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగావిజేత సూపర్ మార్కెట్ అధినేత జగన్మోహన్ రావు మాట్లాడుతూ 117వ బ్రాచ్ ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరమన్నారు. 1999లో హైదరాబాద్ చందా నగర్ లో మొదటి బ్రాంచ్ ప్రారంభించామని 2008లోనుండి తెలుగు రాష్టాలల్లో 117 సూపర్ మార్కెట్ బ్రాంచీలు ప్రారంభించాము మా వద్ద వినియోగదారానికి నాణ్యమైన వస్తు సేవలందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ బోడెపుడి శైలజ అజయ్ ఖమ్మం నగర మాజీ మేయర్ నీరజ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించినందుకు మోడీ,అమిత్ షా దిష్టి బొమ్మలు దగ్ధం

## పోచమ్మ మైదాన్‌లో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోచం మైదాన్ సెంటర్లో భారతదేశం లో జరుగుతున్న రాజ్యసభ ఎన్నికల సందర్భంగా మధ్యప్రదేశ్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ నామినేషన్ వేయగా మంగళవారం సాయంత్రము ఎన్నికల అధికారి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించగా వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో నామినేషన్ తిరస్కరించినందుకు నిరసనగా నరేంద్ర మోడీ అమిత్షా దిష్టిబొమ్మను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో దాహనం చేశారు.

తిరస్కరించినందుకుగాను ఎఐసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఎన్నికల అధికారిని సంప్రదించడానికి ప్రయత్నించగా కనీసం సమాధానం చెప్పకపోగా తెలంగాణలో క్రిమినల్ కేసు ఉన్నదని చెప్పి తిరస్కరించారు కానీ దానికి సంబంధించిన ఏ విధమైన ప్రూఫ్ గానీ బహిర్గతం చేయకపోవడం బిజెపి యొక్క నిరంకుశత్వానికి అద్దం పడతా ఉంది రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ చోట యాత్ర ద్వారా బిజెపి ఓటు చోరీ చేస్తా ఉందని చెప్పి దేశం మొత్తం ఓవైపు ప్రచారం చేస్తా ఉంటే నరేంద్ర మోడీ అమిషాలు కాదు సీట్ చోరీ కూడా చేస్తామని చెప్పి దీని ద్వారా నిరూపించుకోన్నారని ఈ యొక్క సీట్ చోరీ ద్వారా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అపాసపాలు చేయడం సంకేతంగా భావించాలి ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన మీనాక్షి నటరాజ్యం ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సీటు ఇస్తే కార్పొరేటర్లకు అండగా ఉండే బిజెపి పార్టీ దానిని జీర్ణించుకోలేక దొంగ చాకులు చెప్పి ఆమె నామినేషన్ తిరస్కరించడం సిగ్గుచేటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు గుండేటి నరేందర్ బసవరాజు శిరీష శ్రీమాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్ జన్ను రవి కరాటే ప్రభాకర్ ఆరెల్లి రవి యువజన కాంగ్రెస్ నాయకుడు కొరివి పరమేష్ సలీం పాషా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు మాజీ కార్పొరేటర్లు దామెర సర్వే జన్ను రవి జన్ను అరుణ్ మహిళా అధ్యక్షురాలు నారగోడు స్వప్న సోషల్ మీడియా ఇంచార్జ్ సోమలక్ష్మి కొయ్యడ ఉమా జన్ను శ్యామ్,గిన్నారం రాజు కోదాటి అనిల్ తోట హరీష్ రాముల బాబురావు శ్రీనివాస్ గజల్ లింగమూర్తి జన్ను ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని జాతీయ స్థాయికి ఎదగాలి...

## కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...

## వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత...



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలకు ఎదగాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో గత 30 రోజులుగా నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడాకారులు లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే గొప్ప గుర్తింపుతో పాటు ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి మినీ స్టేడియాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అన్ని రకాల మౌళిక వసతులతో పాటు మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.వేసవి కాలంలో క్రీడాకారుల కోసం కల్వకుర్తి మినీ స్టేడియంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.రానున్న రోజుల్లో కల్వకుర్తి ప్రాంతం నుంచి గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తమ వంతు సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకుడు దున్న సురేష్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్,హసన్, జహీర్,చేన్నకేశవులు,మహేష్ రెడ్డి,షఫీ,సీనియర్ క్రీడాకారులు రాజు,అతిఫ్ బారి,యశ్వంత్,లతో క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# పేదోడి నడ్డీ విరుస్తున్న బిజేపి

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** పేదోడి నడ్డీ విరుస్తున్న బిజేపిని గద్దెదించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి . టి పిసిసి పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద గల గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అంతకుముందు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాదయాత్ర గా అశోక్ టాకీస్ వరకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మహాధర్నాలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ధర్నా ఒక్కరోజు కార్యక్రమం మాత్రమే కాదు, ఇది నిరంతర పోరాటానికి నాంది కావాలన్నారు. ఈ రోజు దేశంలో ఒక చేతగాని ప్రభుత్వం కొనసాగుతోందని, విదేశీ ఒత్తిడులకు లోనై, ప్రజల సమస్యలను పట్టించుకోని పాలన సాగుతోందని ఆరోపించారు . దేశ ప్రజలను బాధల్లోకి నెట్టే విధంగా బిజేపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజల్ని నలిపేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో, సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో, అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారం పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధవంతంగా పాలన సాగించింది అని అన్నారు.

కానీ ఇప్పుడు అనుభవం లేని పాలన కారణంగా ప్రజలపై భారాలు పెరుగుతున్నాయి. మతాలు, కులాల మధ్య విభేదాలు పెంచి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం దేశాన్ని సరైన దిశలో నడపలేకపోతోందని అన్నారు. పన్నెండు




సంవత్సరాల పాలన తర్వాత కూడా ప్రజల సమస్యలకు సరైన పరిష్కారాలు చూపలేకపోతున్నారని, మధ్యతరగతి, పేదవర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ధరల భారం పేదవాడి పైన పెరిగిపోయిందన్నారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, 2004లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన మద్దతుతో మార్పు వచ్చినట్టే, ఇప్పుడు కూడా మనం కలిసి పనిచేయాలని సూచించారు. గ్రామ గ్రామానికి, బస్తీ బస్తీకి వెళ్లి ప్రజలకు నిజాలు తెలియజేయాలని, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయాలని చెప్పారు. దేశానికి సమతుల్యమైన నాయకత్వం అవసరం ఉందని అందరినీ సమానంగా చూసే నాయకుడు అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా రాహుల్ గాంధీ కి అవకాశం ఇవ్వాల్సిన సమయం ఇప్పుడు వచ్చిందన్నారు. ఒకే వ్యక్తికి పదే పదే అధికారం ఇవ్వడం వల్ల అభివృద్ధి ఆగిపోతుందని, ప్రపంచ దేశాల్లో కూడా పరిమిత కాలం మాత్రమే నాయకత్వం ఇస్తారన్నారు. మన దేశంలో కూడా మార్పు అవసరం ఉందని, ఈ రోజు ప్రారంభమైన ఈ ఉద్యమం రాబోయే రోజుల్లో మరింత బలపడాలి. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపైకి వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, నగర్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సాయిబాబా, రాములు యాదవ్, సిజె బెనహర్, రాజు భాయి, ఫయాజ్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, నగర కార్పొరేటర్లు హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 4399 రోజుల చారిత్రాత్మక పాలనకు గుర్తుగా భద్రాచలంలో ప్రత్యేక పూజలు

**భద్రాచలశీ, (అక్షిత న్యూస్):–**దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4399 రోజుల పాటు దేశానికి నాయకత్వం వహిస్తూ భారత రాజకీయ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం నిరంతరాయంగా సేవలందించి ఎన్నికైన ప్రధానమంత్రిగా చారిత్రాత్మక మైలురాయిని అధిగమించిన సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ నాయకులు స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం హోటల్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యశీ తర్వాత భారత రాజకీయ చరిత్రలో నరేంద్ర మోదీ పాలన ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.



మోదీ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా 80 కోట్ల మందికి పైగా ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, 4 కోట్లకు పైగా పక్కా ఇళ్ల నిర్మాణం, 15 కోట్లకు పైగా ఇంటింటికీ తాగునీటి కనెక్షన్లు, 10 కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 55 కోట్లకు పైగా జనధన్ బ్యాంకు ఖాతాలు, 11 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం, 14 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, 11 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు సామాన్య ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు.భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం, డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలవడం, జీ–20 అధ్యక్షతను విజయవంతంగా నిర్వహించడం, చంద్రయాన్–3 విజయంతో చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంగా నిలవడం, రికార్డు స్థాయిలో జాతీయ రహదారులు, రైల్వేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించడం మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనాలని పేర్కొన్నారు.అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం, గిరిజన మహిళ ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఎన్నుకోవడం, గిరిజన సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు మోదీ నాయకత్వంలో అమలయ్యాయని తెలిపారు.

ప్రపంచ దేశాల మధ్య భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచుతూ, 2047 నాటికి “వికసిత భారత్” లక్ష్య సాధన దిశగా మోదీ కృషి చేస్తున్నారని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరింత కాలం దేశానికి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, బీజేపీ సీనియర్ నాయకులు కురిచేటి రామచంద్ర మూర్తి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిడదవోలు నాగబాబు, జిల్లా సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, బోడ సత్యనారాయణ, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్, పీసీ కేశవ్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బయ్య, జీవా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపి రావుల పుట్టినరోజు వేడుకలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లోని మాజీ మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిణి విశ్వశ్వర్ నివాసంలో..మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో వనపర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో అప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆరెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఘనంగా ప్రారంభమైన టీజీఐఐసీ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

## స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, హాజరైన ఎం.డి శశాంక




**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు స్పోర్ట్స్ మీట్ 2026 హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరాలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని చెప్పారు. క్రీడల ప్రధాన ఉద్దేశం కేవలం గెలవడం మాత్రమే కాదని, అందరూ కలిసికట్టుగా పాల్గొనడమే అసలైన విజయమని ఆమె పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత పెంచడానికి, స్నేహభావం చాటడానికిఆరోగ్యకరమైన పోటీ తత్వం పెంపొందించడానికి ఈ పోటీలు తోడ్పడతాయని వివరించారు. క్రీడాకారులందరూ జట్టు స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ క్రీడా వేడుకల్లో భాగంగా సంస్థకు చెందిన పురుష, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో స్టేడియంలో సందడి వాతావరణం నెలకొంది. రెండు రోజుల పాటు సాగే ఈ మీట్‌లో అథ్లెటిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, లెమన్ స్పూన్ , స్విమ్మింగ్ వంటి పలు రకాల పోటీలలో పాటు చెస్ , క్యారమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు డ్రా నిర్వహణ

**రాయపర్తి అక్షిత ప్రతినిది** 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం రాయపర్తి మండలంలో దరఖాస్తు చేసిన అభ్యర్థుల ఎంపికకు డ్రా నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాష్ తెలిపారు. జూన్ 12న ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. మొత్తం 114 దరఖాస్తులు అందగా, ఆయా గ్రామాల వారీగా అర్హుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తుదారులు తప్పనిసరిగా హాజరుకావాలని, డ్రా ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఎస్ సి కార్పొరేషన్ రుణాల మంజూరుకు సంబంధించిన పూర్తి వివరాలను మండల కార్యాలయంలో తెలుసుకోవచ్చని సూచించారు.

# కష్టపడే వారికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీలో నామమాత్ర స్థానం కాదు, గౌరవప్రదమైన స్థానం ఉంటుందన్నారు ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాసరెడ్డి . జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ఎస్సీ సెఎల్ చైర్మన్ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పసుల రాజుకు ఆయన శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నమ్మిన వారిని ఎప్పటికీ నిరాశపరచదని స్పష్టం చేశారు. పార్టీ అందరినీ సమాన దృష్టితో చూసుకుంటుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌కు సూచించారు. ప్రజల పక్షాన నిలబడి సేవ చేస్తే వారికి ఎప్పటికైనా మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, కార్పొరేటర్లు ప్రవీణ్, అవేజ్, ప్రశాంత్, పెద్ద గొల్ల నర్సింహులు, నాయకులు రియాజుద్దిన్, యాదయ్య, సల్మాన్, అబ్దుల్ హక్ డాక్టర్ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా సాగేదే వార్డు సభలు ఉద్దేశం

## మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్





**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ బుధవారం నాడు 19,20,21,22 వార్డులలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్నారు వార్డులలోని ప్రజలు పలు సమస్యల మీద దరఖాస్తు పేపర్లు అందించారు మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మా ముందుంచిన సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ కౌన్సిలర్లు చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి మబ్బు రామరాజు కొల్లోజు రాజేష్ చిత్తారి ఎల్లమ్మ శీను కోడెల లలిత గణేష్ యాదవ్ ఎజాస్ మక్బుల్ మాజీ కౌన్సిలర్ నేరటి చిన్న నాయకులు సోఫి వెంకట్ రెడ్డి ఈశ్వర్ రేష్మ శివ రెహనా దున్న సురేష్ మున్సిపల్ అధికారులు వార్డుల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

# అంకాపూర్‌లో ప్రజా పాలన

# ప్రగతి ప్రణాళిక....!

## అంకాపూర్‌ను మోడల్ విలేజ్‌గా గుర్తించాలి....

## గ్రామస్తుల విజ్ఞప్తి




**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ అంకాపూర్ గ్రామాన్ని దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. వ్యవసాయం, అభివృద్ధి, గ్రామీణ స్వయంపాలనలో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన అంకాపూర్‌ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సంఘాల సమావేశాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రత్యేక భవనం నిర్మించాలని గ్రామ సభలో ప్రతిపాదించారు. అంకాపూర్‌ను రాష్ట్ర స్థాయి మోడల్ విలేజ్‌గా ప్రకటించి అదనపు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు.

గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో కల్వర్టుల నిర్మాణం జరిగినట్టు తెలిపారు. అయితే 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకపోవడంతో గ్రామ పంచాయతీల నిర్వహణ భారంగా మారిందని, పారిశుద్ధ్య కార్మికుల జీతాల చెల్లింపులో ఇబ్బందులు ఎదురవతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 16వ ఆర్థిక సంఘం నిధులను త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 200 మంది నిరుపేద కుటుంబాలకు సొంత ఇళ్లు లేవని తెలిపారు. అంకాపూర్‌ను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ తుకారం, ఎస్సై యాసిర్ అరాఫత్, వార్డు సభ్యులు నరేష్, సంతోష్, అక్షయ్, కళావతి, విజయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి వినూత్న చర్య.....!**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఫిర్యాదుల రిజిస్టర్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ దేవేందర్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను ఆ రిజిస్టర్‌లో నమోదు చేస్తే, వాటిని ప్రతిరోజూ పరిశీలించి సంబంధిత సిబ్బంది ద్వారా పరిష్కరిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోనే అరుదైన ఈ ప్రజా సమస్యల నమోదు విధానం గ్రామ పాలనలో పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తోందని గ్రామస్తులు అభినందించారు. “ప్రజల సమస్యే గ్రామ పాలనకు ప్రాధాన్యం” అనే నినాదంతో అంకాపూర్ గ్రామ పంచాయతీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# గమ్యస్థానానికి చేరడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది

## రోడ్డు భద్రతపై ఆరైవ్ అలైవ్ సందేశంతో ప్రజలకు అవగాహన

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఫసల్వాడి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫసల్వాడి గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ సభ వేదికగా ఈ రోజు నుంచి హెల్మెట్, సీటు బెల్ట్ ధరించనిదే గ్రామంలోని ఎవరికీ అనుమతి లేదని తీర్మానం చేసుకుంటున్నట్లు తెలిపారు. నో హెల్మెట్ నో ఎంట్రీ విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో తెలంగాణ పోలీసు శాఖ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలపై తమ ఫసల్వాది గ్రామంలో అవగాహన కల్పించేందుకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తం చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్ ఫసల్వాడి గ్రామానికి రావడం ఆరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు, పాదచారులు అనేకులు ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకు ముఖ్య కారణం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపరాదని, మద్యం సేవించినట్లయితే ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగిచాలని తెలిపారు. పండుగలకు అల్లుళ్లకు కొత్త బట్టలు బహుమతిగా ఇచ్చే సంప్రదాయం తెలంగాణ ప్రజలదని, తన తరఫున ఒక సూచనగా వారి ప్రాణరక్షణకు ఉపయోగపడే హెల్మెట్‌ను బహుమతిగా ఇస్తే మరింత మంచిదని అన్నారు. రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది., అనే భావనతో ఆరైవ్ అలైవ్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. యువత ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్‌వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎమ్మార్వో దశరథ్, జిల్లా పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## రైతులు పంట మార్పిడి విధానం మరియు

# ఎరువుల నియంత్రణ పాటించాలి

**పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉన్నత చదువులు చదివించాలి**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**

**ప్రతి ఒక్కరూ ఐదు చెట్లు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ**





**వనపర్తి అక్షిత ప్రతినిధి :**రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, బాల్యవివాహాల నిర్మూలన, వర్షా కాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పంట మార్పిడి, ఎరువుల వాడకం, పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం, జల సంరక్షణ, పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితరాంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొట్టమొదటి గ్రామసభ తిరుమలపురం గ్రామంలోనే నిర్వహించడం జరిగింది, చివరి గ్రామ సభను కూడా మన గ్రామంలోనే నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇటీవల రెండు రోజులు పాలమూరు జిల్లాలో పర్యటించి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. నీటిని అందించడం ద్వారా గ్రామాలను సస్యశ్యామల చేయవచ్చని ఉద్దేశంతో సీఎం చేస్తున్నారన్నారు. కాబట్టి రైతులు వ్యవసాయ రంగంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, ఎరువులను కూడా మోతాదుకు మించి వాడకుండా నేలలను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా చెట్లను నరికి వేయడం కూడా ఆపాలని సూచించారు. కరెంటు, నీటిని వృధా చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఉపాధి హామీ కింద గ్రామస్థులు అందరూ తమ ఇళ్ల వద్ద పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సదుపాయాలు కలుగుతాయి అన్నారు. అదేవిధంగా గ్రామంలో గత ఐదేళ్ల వ్యవధిలో 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వ్యక్తులు ఎవరైనా మరణిస్తే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని రూ. 20 వేల లబ్ధి పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వం అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి చదివించాలని సూచించారు. అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయకుండా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు మంచి ఫలితాలు వచ్చాయని కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందించనుందని తెలిపారు. అందరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. రైతులు పంటమార్పిడి విధానాలు అవాలంభించాలని సూచించారు. సన్న రకం వరిని వేయడానికి మొగ్గు చూపించాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణపైన కూడా అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా తిరుమలాపూర్ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. గ్రామసభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో సర్పంచ్ జ్యోతి గోపాల్, నాయకులు యాదయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి మూజహిద్, మండల స్థాయి అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# నాగర్ కర్నూల్‌లో ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిది** జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,నాగర్ కర్నూల్ పట్టణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, భద్రత మరి యు నిబంధనల అమలును నిర్ధారించే ఉద్దేశంతో ఈ తనిఖీ నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.తనిఖీ సందర్భంగా గోడౌన్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామగ్రి నిల్వ గదులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి గదిలో భద్రతా ఏర్పాట్లు, నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ, సీల్‌ల పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తూ సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సీసీ కెమెరాలు ఇరవై నాలుగు గంటలూ నిరంతరా యంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, వాటి పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు మరియు ఇతర ఎన్నికల సామగ్రికి తేమ, దుమ్ము, సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సామగ్రి నిర్వహణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేయాలని, భద్రతా ప్రమాణాలు ఎల్లప్పుడూ పాటించడంతో పాటు, గోడౌన్ నిర్వహణలో పారదర్శకతను కొనసాగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రావులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ లోని తెలంగాణ బిఆరెస్ పార్టీ భవన్ కార్యాలయంలో బుధవారం మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ భవన్ ఇంచార్జ్, బిఆరెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రయాగ్ రాజ్ యమునా నది పుష్కర జలాలు, శ్రీ కాశి విశ్వేశ్వరుని శేష వస్త్రాలు తో సన్మానించి రుద్రాక్ష మాల , కాశి విశాలాక్షి దేవి శక్తిపీఠము కుంకుమ, కాశి క్షేత్రపాలకుడు కాలభైరవుడు కంకణము ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, గుంత సుశాంత్, గుంతమని, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరులను ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ

# పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి** జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజీపేట మండలం బావాజీపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సంప్రదాయ వరి సాగుపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా జొన్న, రాగి వంటి చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్ల తోటలు మరియు ఇతర లాభదాయక పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఏర్పడవచ్చు అని భారత వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో నీటి వనరులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రైతులను కోరారు.

రైతుల ఆదాయ వృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారాన్ని జిల్లా యంత్రాంగం అందిస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగనున్న ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అర్హులైన ఓటర్లు ఉండేలా, అనర్హులైన ఓటర్లను తొలగించే కార్యక్రమం చేపడుతుందని గ్రామంలోని ప్రతి ఒక్కరు సర్ కార్యక్రమం పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.అనంతరం గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రహదారులు తదితర అంశాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయి అధికారులు సమయపాలన పాటించకుండా ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి, మండల అధికారులు, గ్రామపంచాయతీ సభ్యులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బజ్జూరి రమణారెడ్డి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు బజ్జూరి రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నిన్న ఖమ్మంలో మీడియాతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో గత ఏడు నెలల నుండి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు లేక ఉద్యోగ నిర్వహణ వారి కుటుంబ పోషణ చాలా దయాని యంగా ఉందని వాపోయారు. కాలువల పై విధి నిర్వహణలో లస్కర్లు తప్పక చేయవలసిన పరిస్థితుల్లో అధిక వడ్డీలకు అప్పులు చేయవలసిన పరిస్థితి దాపురించింది కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. వేతనాల విషయంలో జాప్యం తగదని వెంటనే వేతనాలు విడుదల చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమపొంగు శ్రీనివాసరావు అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్ ఆర్గనైజింగ్ కోశాధికారి ఈశ్వర్ సెక్రటరీ పాటి మల్లారెడ్డి కార్యదర్శి కలిగోట అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారము

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





**కాజీపేట, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఇటీవల నిర్వహించిన వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా దొంతి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి యుగేందర్, కార్యదర్శిగా బిరుదురాజు రఘురామరాజు, సంయుక్త కార్యదర్శిగా తాళ్లపెల్లి రవీందర్, కోశాధికారిగా సలీం, కార్యవర్గ సభ్యులుగా సంకేపల్లి దివాకర్ రెడ్డి, ఆడెపు భాస్కర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో వాకర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి పనిచేస్తూ ఆదర్శంగా నిలవాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. నూతన కమిటీ విజయవంతంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్లు ఇతర ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

**తిమ్మాజీపేట మండలంలోని బావాజీపల్లి గ్రామంలో చెరువు పూడికతీత పనుల తనిఖీ**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**





**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజీపేట మండలం బావాజీపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ ఈజీఎస్) కింద చేపడుతున్న చెరువు పూడికతీత, వండ్రు మట్టి తరలింపు పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, మట్టి తరలింపు విధానం, రైతులకు అందుతున్న ప్రయోజనాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. చెరువుల పునరుద్ధరణ, పూడికతీత వంటి పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతున్నాయని, చెరువుల నుంచి వెలికితీసే సారవంతమైన వండ్రు మట్టిని రైతుల పొలాలకు తరలించడం వల్ల భూమి సారవంతం పెరిగి పంటల దిగుబడులు మెరుగుపడతాయని చెప్పారు. చెరువుల పూడికతీత ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగి వర్షాకాలంలో అధికంగా నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగి పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడుతుందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రతి రైతుకు, ప్రతి గ్రామానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న ప్రతి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా లేదా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించి కూలీలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అలాగే పనులకు హాజరవుతున్న కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కూలీల హాజరు నమోదు, మస్టర్ రోల్స్ నిర్వహణ, వేతనాల చెల్లింపులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. పనుల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కూడా ముఖ్యమని కలెక్టర్ అన్నారు. చెరువులు, కాలువలు, ఇతర సహజ వనరుల సంరక్షణలో గ్రామస్థులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల్లో పాల్గొంటున్న కూలీలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని పరిస్థితులు, వేతనాల చెల్లింపులు, అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కూలీలు వ్యక్తం చేసిన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అర్హులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుంటే.. పోరాటం తథ్యం!

**జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి**

**హెల్త్ కార్డును ప్రకటించాలి**

**ఈ నెలాఖరులో జిల్లా యూనియన్ మహాసభ**

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) తీర్మానం**



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లాలో మిగిలిన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం నాడు సంగారెడ్డిలో యూనియన్ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైజల్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సిద్ధన్న పాటిల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షుడు అనిల్ కుమార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంటి స్థలాల సమస్యపై, హెల్త్ కార్డుల అంశంపై చర్చించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించాలని తీర్మానించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా హెల్త్ కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల జారీలో చాలా ఆలస్యం అవుతుందని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికీ జర్నలిస్టుల సంక్షేమమే తమ సంఘం ధ్యేయమని ఆయన చెప్పారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ నెలాఖరులో జిల్లా మహాసభను నిర్వహిస్తామని, జిల్లా కమిటీని ఎన్నుకుంటామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ తెలిపారు. యూనియన్ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ సూచించారు. ఇతర ముఖ్య నేతలు అక్రమ్ పటేల్, మసూద్ ఖాన్, శ్రీనాథ్, బాసిత్, అన్వర్ హుస్సేన్, హాజీ, మినాజ్, సిద్ధిక్, విష్ణు వర్ధన్, జోగిపేట భూమన్న, యాదగిరి, అబ్దుల్ మతిన్, విల్సన్, అంజయ్య, సంగమేశ్, వెంకటేష్ గౌడ్ సిద్దు, రమేష్ గౌడ్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**సిపిఐ నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట, తీవ్ర ఉద్రిక్తత**

**ప్రజలపై భారం తగ్గించకపోతే ఆందోళన ఉద్రితం చేస్తాం.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్**




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర ధరలను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్, మోట పలుకుల రమేష్ విమర్శించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్, మోట పలుకుల రమేష్ లు మాట్లాడుతూ "పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్య ప్రజల జీవితం దుర్భరంగా మారిందన్నారు. రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై పోరాడే రాజకీయ పార్టీల గొంతు నొక్కే ప్రయత్నాలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తోంద"న్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని ప్రవీణ్, రమేష్ లు స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కుడుదల వెంకటేష్, నూకల చంద్రమౌళి,వేముల శ్రీకాంత్, గనగళ్ల జోగేష్, ఉల్లేరావు బన్నీ,గోలి లావణ్య, రమేష్ చారి, మట్టి కృష్ణ,ఏకు రాములు,గంప శ్రావణి, పల్లెల రజిత, పెద్దమాముల సంధ్య, ఇటుకల శ్రీలత, గడ్డం సరూప, జెట్టి శోభారాణి, వాసం రజిత, పాండవులు రాజేశ్వరి, కంకల గట్టయ్య, నారాయణ, కళ్యాణ్, కుమార్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.